

చీఫ్ ఎడిటర్: దొండ్లవారు భవ్య (జర్నలిస్ట్)

గ్లోబల్ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

RNI.No:-APTEL/26/A2902

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

"అతికొద్ది కాలంలోనే అత్యధిక ప్రజాదరణ పొందిన"
"గ్లోబల్ వార్త" జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
అన్నమయ్య జిల్లాలోని నియోజకవర్గాల్లో
రాయచోటి,
రాజంపేట, రైల్వేకోడూరు,
మదనపల్లి, పీలేరు,
తంబళ్ళపల్లి, పుంగనూరు
విలేకరులు కావలెను
వివరాలకు కింద ఉన్న ఫోన్ నెంబర్‌ను సంప్రదించండి.
ఫోన్ నెంబర్స్ - 7093627232, 9392480345, 08562-461571
MAIL ID : globalvarthaindia@gmail.com

సంపుటి 1 | సంచిక 63 | 04 -11-2026 | బుధవారం | పేజీలు -4 | వెల-రూ. 5

తుఫాన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష.. వర్షపాతం లోటు తగ్గిందన్న అధికారులు



గ్లోబల్ వార్త - అమరావతి : రాష్ట్రంలో మురసు తుఫాన్ ప్రభావంపై సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం, గాలుల తీవ్రత తదితర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమాచారాన్ని విశ్లేషించి దానికి అనుగుణంగా వ్యవస్థలను సమర్థంగా నిర్వహించేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి అంశంలోనూ డేటా డ్రివెన్ డెసిషన్ మేకింగ్ జరగాలని సూచించారు. ప్రకాశం, బాపట్ల, పల్నాడు, కృష్ణ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో విస్తారంగా వర్షాలు నమోదయ్యాయని అధికారులు వివరించారు.

నిన్నటి నుంచి రాష్ట్రమంతటా 20.38 సెం.మీ సగటు వర్షపాతం నమోదు కాగా, బాపట్ల జిల్లాలో 21 సెం.మీ, ప్రకాశం జిల్లాలో 20 సెం.మీ మేర వర్షాలు కురిసినట్లు అధికారులు తెలిపారు. రేపు ఉదయం వరకు బాపట్ల, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం ఉందన్నారు. తుఫాన్ కారణంగా కురిసిన వర్షాల వల్ల వర్షపాతం సగటు లోటు 53 నుంచి 28.9 శాతానికి తగ్గిందని అధికారులు తెలియజేశారు. నిన్న ఉదయం నుంచి ఈరోజు వరకు 24 గంటల్లో 2 శాతం వర్షపాతం లోటు తగ్గగా... వచ్చే 5 రోజుల్లో కురిసే వర్షాలతో మరో 2 శాతం లోటు తగ్గుతుందని వెల్లడించారు. ఒక్క రోజులో 0.45 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరగ్గా... 20 టీఎంసీల నుంచి 30 టీఎంసీల మేర భూగర్భ జలాలు రీఛార్జి అయ్యే అవకాశం ఉందన్నారు.


చెరువులు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు 10 టీఎంసీల వరకూ నీరు చేరి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. 7 నుంచి 8 టీఎంసీల వరకు నీరు రిజర్వాయర్లకు చేరిందని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయటం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడగలిగామని... తమిళనాడు, కర్ణాటక ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి సహకారం కోరామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్టీజీఎస్‌లో సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, ఆర్టీజీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఏపీలో మురసు తుఫాన్ బీభత్సం

15 జిల్లాల్లో 30,661 హెక్టార్లలో పంట నష్టం

గ్లోబల్ వార్త - అమరావతి: ఏపీలో మురసు తుఫాన్ ప్రభావంతో 15 జిల్లాల్లో 30,661 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. కృష్ణా, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో తుఫాన్ కారణంగా అత్యధికంగా పంటలు దెబ్బతినట్లు గుర్తించారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు బాగా నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. 15 జిల్లాల్లోని 132 మండలాల్లో సాధారణ స్థాయికంటే మించి మురసు తుఫాన్ ప్రభావం చూపినట్లు అంచనాకు వచ్చారు.

ఇక.. తుఫాన్ తీరం దాటే సమయంలో మార్కాపురం జిల్లా దోర్నాల వద్ద గంటలకు 107 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి. మురసు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో 10,805 మందిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. మొత్తం 171 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు.. 14,810 ఆహార పొట్లాలను సరఫరా చేశారు. 11 ఎన్డీఆర్ఎఫ్, 13 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సహాయక చర్యలకు తరలించారు. 613 జనరేటర్లను అధికారులు సిద్ధం చేశారు. తుఫాన్ సమయంలో కూలిన చెట్లను, నిలిచిపోయిన నీళ్లను తొలగించడానికి అగ్ని మాపకదళ బృందాలను తరలించారు. చెట్లు తొలగించడానికి 185 బృందాలను సిద్ధం చేశారు. తుఫాన్ వచ్చే ముందే 3066 మంది గర్భిణులను, 1008 బాలింతలను సురక్షితమైన ఆసుపత్రులకు అధికారులు తరలించారు. 13 జిల్లాల్లో 725 వైద్య బృందాలను వైద్య ఆరోగ్యశాఖ తరలించింది. అత్యవసర సేవల కోసం 362 అంబులెన్సులను సిద్ధం చేశారు.



3.77 కోట్ల మంది మొబైల్ ఫోన్లకు తుఫాన్ హెచ్చరికల సందేశాలను నిరంతరం జారీ చేసి అప్రమత్తం చేశారు. తుఫాన్ అత్యవసర సహాయం కోసం మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవల సదుపాయాన్ని ఆర్టీజీఎస్ కల్పించింది.



ఢిల్లీ వ్యాపార సంఘాల పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

గ్లోబల్ వార్త - న్యూఢిల్లీ

నిరసనకారుల ఆందోళనల వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఢిల్లీలోని వ్యాపార సంఘాల వారు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందని.. ఆందోళనలను నిర్వహించేవారిని ప్రతివాదులుగా పిటిషన్‌లో పేర్కోవాలని ఆదేశించింది. ఈ మేరకు ఢిల్లీలో సుదీర్ఘ నిరసనలపై కేంద్ర ప్రభుత్వానికి, ఇతరులకు నోటీసులు జారీ చేసింది.

ఆర్ఐఎల్ మార్కెట్ క్యాప్ రూ.1.8 లక్షల కోట్లు అప్

నిరసనల వల్ల వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని.. పండుగల సీజన్‌లో ఆందోళనల వల్ల కన్నాట్ ప్లేస్ వ్యాపారాలు దెబ్బతిన్నాయని.. 50 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడు తున్నారని.. వ్యాపారాల సంఘాలు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లాయి. తమకు న్యాయం చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశాయి. కాగా.. పిటిషన్‌పై విచారణ చేసిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిరసనకారులను, ఆందోళన నిర్వహించే వారిని పిటిషన్‌లో ప్రతివాదులుగా చేర్చకపోతే ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని.. వారి పేర్లను కూడా పిటిషన్‌లో చేర్చాలని సూచించింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 'ప్రాథమిక హక్కుల పేరు తో నిరసన ప్రాంతాలను.. నిరవధికంగా ఒక్కరే ఆక్రమించలేరు. ఇతరుల ఆవేదననూ గుర్తించాలి. సమాజంలో ఇతరులకు కూడా.. తమ సమస్యలపై గళమెత్తే హక్కు ఉంటుందని గుర్తిం చాలి' అని వ్యాఖ్యానించింది. కాగా.. మాస్ డిటెన్షన్లు, పోలీసు బలప్రయోగాలు, మెట్రో స్టేషన్లు, ఇంటర్నెట్ సేవల నిలిపివేతపై దాఖలైన పిటిషన్లను కూడా సుప్రీంకోర్టు విచారణ చేసింది.



విజయవాడ కౌంటింగ్‌లో గందరగోళం

అర్ధరాత్రి వరకు సాగే అవకాశం

గ్లోబల్ వార్త - విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థకు జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో గందరగోళ పరిస్థితి నెల కొంది. భారీ వర్షం కారణంగా కౌంటింగ్ కేంద్రం లయోలా కాలేజ్ ప్రాంగణంలో నీరు చేరడంతో రెండు న్నర గంటలు ఆలస్యంగా ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. అయితే కనీస సమాచారం చెప్పే వారు కూడా లేరంటూ అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కౌంటింగ్ ఏర్పాట్లపై ఇండి పెండెంట్ అభ్యర్థి ఏబీ వెంకటేశ్వరరావు తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

కౌంటింగ్ హాల్స్‌లో ఏజెంట్లు నిలబడేందుకు కూడా సరైన వసతి లేదని ఏజెంట్లు గగ్గోలు పెడుతున్న పరిస్థితి. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షంతో లయోలా కాలేజ్ పూర్తిగా జలమయమైంది. ప్రస్తుతం పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కూడా ఇంకా పూర్తికాని పరిస్థితి ఏర్పడింది. ఇంకా సగానికి పైగా పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించాల్సి ఉంది. ప్రస్తుతం జరుగుతున్న కౌంటింగ్ సరళిని చూస్తే అర్ధరాత్రి అవుతుందని అభ్యర్థులు చెబుతున్నారు. మీడియాకు సమాచారం ఇచ్చే వారు కూడా లేకపోవ డంతో అసలు ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. అటు.. కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా ప్రతి నిధులు కూడా నానా కష్టాలు పడు తున్నారు. ముందుగా వీఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన మీడియా పాయింట్‌లోకి మోకాళ్ల లోతు నీళ్లు రావడంతో అక్కడి నుంచి ఓపెన్ ఆడిటోరియం వద్దకు మీడియాను తరలించారు. ఇంతలోనే కమిషనర్ మాట్లాడుతారని.. కౌంటింగ్ కేంద్రం వద్దకు మీడియా రావాల్సిందిగా పిలుపు రావడంతో మరోసారి వర్షంలో మీడియా సిబ్బంది తిప్పలు పడాల్సి వచ్చింది. ఎట్టకేలకు తమ ఇబ్బందులు చెప్పి ఆడిటోరియం మీడియా పాయింట్‌కు రావాల్సిందిగా కమిషనర్‌కు మీడియా సిబ్బంది విజ్ఞప్తి చేశారు. అయితే ఇంత జరుగుతున్నా కూడా మీడియా ఇబ్బందులను వీఎంసీ సమాచార విభాగం, పీఆర్ఓలు పట్టించుకోకపోవడం చర్చకు దారి తీసింది.



ఆసియాలో అత్యంత ధనవంతుడిగా ముఖేశ్ అంబానీ

గ్లోబల్ వార్త - ముంబాయి

లయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ మరోసారి ఆసియా అపరకుబేరుల్లో నెం.1గా నిలిచారు. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్స్ జాబితా ప్రకారం, 88 బిలియన్ డాలర్ల పైచిలుకు సంపదతో ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా నిలిచారు. చైనా కంపెనీ బైట్ డ్యాన్స్ సహ వ్యవస్థాపకుడు జాంగ్ యిమింగ్‌ను అధిగమించి టాప్ పొజిషన్‌లోకి వచ్చారు. జియో ప్లాట్‌ఫామ్స్ లిస్టింగ్ నేపథ్యంలో సోమవారం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు ఏకంగా 10.02 శాతం మేర పెరిగిన విషయం తెలిసిందే. దీంతో, ఆయన నికర సంపద విలువ 8 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ఒక్క రోజులో అత్యధిక సంపద వృద్ధి నమోదు చేసిన వారిలో అంబానీ రెండో స్థానంలో నిలిచారు. ఫలితంగా ఆసియాలో నెం.1 స్థానంలోకి దూసుకెళ్లారు.


ఆసియా బిలియనీర్లలో రెండో స్థానంలో ఉన్న జాంగ్ యిమింగ్ నికర సంపద 84 బిలియన్ డాలర్లు. ఇక అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ 79.1 బిలియన్ డాలర్ల నికర సంపదతో ఫోర్బ్స్ జాబితాలో మూడో స్థానంలో నిలిచారు. టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా కొనసాగుతున్నారు. ఆయన నికర సంపద విలువ 878.5 బిలియన్ డాలర్లు. 366 బిలియన్ డాలర్ల నికర సంపదతో అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ రెండో స్థానంలో ఉన్నారు. మూడో స్థానంలో నిలిచిన గూగుల్ సహవ్యవస్థాపకుడు లారీ పేజ్ సంపద విలువ 232.2 బిలియన్ డాలర్లు.

ఫోర్బ్స్ రియల్‌టైమ్ బిలియనీర్ లిస్టు ప్రకారం, రోజువారీ సంపద అభివృద్ధిలో కూడా మస్క్ సోమవారం తొలి స్థానంలో నిలిచారు. సోమవారం ఆయన నికర సంపద 10 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ఆ తరువాతి స్థానంలో ముఖేశ్ అంబానీ ఉండగా మూడో స్థానాన్ని కైవసం చేసుకున్న బెజోస్ సంపద 4.7 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ఇక రోజువారీ అత్యధికంగా నష్టపోయిన వారిలో ఒరాకిల్ కోఫౌండర్ లారీ ఎల్లిసన్ నిలిచారు. నిన్న ఆయన సంపద విలువ 11.9 బిలియన్ల మేర తగ్గింది.

పిఠాపురంలో జనసేన హవా..

ఏడు వార్డుల ఫలితాల వెల్లడి

గ్లోబల్ వార్త - పిఠాపురం



పిఠాపురం పురపాలక సంఘం ఎన్నికల్లో జనసేన అభ్యర్థుల హవా కొనసాగుతోంది. మొత్తం 36 వార్డులకు సంబంధించి ఓట్ల లెక్కింపులో ఇప్పటివరకు ఏడు వార్డుల ఫలితాలు వెల్లడ య్యాయి. ఈ ఫలితాల్లో నాలుగు వార్డుల్లో జనసేన పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. టీడీపీ ఒకటి, స్వతంత్ర అభ్యర్థులు రెండు వార్డులో గెలుపొందారు. 3వ వార్డులో జనసేన అభ్యర్థి బొజ్జ వెంకటేశ్వర రావు 702 ఓట్లతో విజయం సాధించారు. 5వ వార్డులో కొత్తపల్లి పద్మ 777 ఓట్లు, 6వ వార్డులో శ్రీలక్ష్మి శిరీష 461 ఓట్లు సాధించి జనసేన తరఫున గెలుపొందారు. 8వ వార్డులో కరణం రుద్రయ్య 850 ఓట్లతో విజయం సాధించారు. 2వ వార్డులో టీడీపీ అభ్యర్థి సోము దుర్గా కామేశ్వరి 603 ఓట్లతో గెలుపొందారు. 1వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిని వజ్రపు వెన్నెల 665 ఓట్లు సాధించి విజయం సాధించగా, 9వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి మోర్త చినపండు 330 ఓట్లతో గెలు పొందారు. ఇప్పటివరకు వెలువడిన ఏడు వార్డుల ఫలితాల్లో జనసేన నాలుగు స్థానాలను కైవసం చేసుకోగా, టీడీపీ ఒకటి, స్వతంత్ర అభ్య ర్థులు రెండు స్థానాల్లో విజయం సాధించారు. మిగిలిన వార్డుల ఫలితాలు వెలువడాల్సి ఉంది.

జగన్ అడ్డా కడపలో టీడీపీ హవా..

నాలుగు మున్సిపాలిటీలు కైవసం

గ్లోబల్ వార్త - కడప

ఏపీలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతున్నాయి. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా కడపలో పలు మున్సిపాలిటీల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. జిల్లాలో మొత్తం నాలుగు మున్సిపాలిటీలను టీడీపీ కైవసం చేసుకుంది. బద్వేల్ మున్సిపాలిటీలో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. రాజంపేట మున్సి పాలిటీలోనూ టీడీపీ విజయం సాధించి మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. రాయచోటిలో మున్సిపాలిటీని కూడా టీడీపీ కైవసం చేసుకుంది. మైదుకూరు మున్సిపాలిటీలోనూ టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఇక ఎర్రగుంట్ల మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో నాలుగు చోట్ల టీడీపీ, ఒక చోట బీజేపీ గెలుపొందినట్లైంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో టీడీపీ, బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఆయా ప్రాంతాల్లో విజయం సాధించిన అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలకు సిద్ధమవుతున్నారు.

ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు

గ్లోబల్ వార్త - ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరగనున్న పోలింగ్‌కు బెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల పరిధి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని బెక్కలి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం బెక్కలి సబ్‌కలెక్టర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల పరిధిలో 568 పోలింగ్‌స్టేషన్లకు సీసీ టీవీలు, వెబ్‌కాస్ట్, వీడియోగ్రాఫర్ల సమక్షంలో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించి బెక్కలి మండలంలో అక్కవరం, పాత నౌపడా, తలగాం, నర్శింగపల్లి, రావివలస పోలింగ్‌స్టేషన్లు, కోటబొమ్మాళి పరిధిలో సరియా బొడ్డపాడు, హరిశ్చంద్రాపురం, నిమ్మాడ, శ్రీజగ న్నాథపురం, కొల్లిపాడు పోలింగ్‌స్టేషన్లు, నందిగాం మండలంలో దిమ్మిడిజోల, దీనబంధుపురం, కొత్తగ్రహారం, కవిటిఅగ్రహారం, హరిదాసుపురం, కణితివూరు, శివరాంపురం, పీపీపురం, నౌగాం పో లింగ్‌స్టేషన్లను సమస్యాత్మక పోలింగ్ స్టేష న్లగా గుర్తించామని చెప్పారు. నందిగాం మండలంలోని కాపుతెంబూరు, నరేంద్రపురం, అన్నాపురం అతిసమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని తెలిపారు. బెక్కలి, పాతపట్నంల్లో ఒక మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సంతబొమ్మాళి మండలంలోని మూలపేట, విష్ణుచక్రం గ్రామాలకు చెందిన ఓటర్లు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఉండడంతో వీరికి ప్రత్యేక బస్సుల ద్వారా మూలపేట పోలింగ్ కేంద్రానికి ఓటింగ్‌కు తరలించనున్నామని చెప్పారు. బెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల్లో 86 రూట్లు, 23జోన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. బెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల సిబ్బందికి బుధవారం సామగ్రి అందజే స్తామని, పాతపట్నానికి సంబంధించి ఏఎంసీ కేంద్రం వద్ద, మిగిలినవన్నీ ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో ఎన్నికల సామగ్రి పంపిణీ చేస్తామని చెప్పారు. రెండు నియోజకవర్గాల పరిధి 780మంది సిబ్బందిని ఈ ఎన్నికలకు వినియోగించనున్నామని తెలిపారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు కె.కొత్తూరు దరి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్‌రూంకు తెప్పించి ఆయా రాజకీయ పార్టీల సమక్షంలో స్ట్రాంగ్‌రూంకు తాళం వేయనున్నట్లు చెప్పారు.

అతి భారీ వర్షాలు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఏపీ ప్రభుత్వం

గ్లోబల్ వార్త - అమరావతి

రాష్ట్రంలోని తీర ప్రాంతంలో మురసు తీవ్ర తుఫాన్ తీరం దాటే ప్రక్రియ కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. క్రమంగా తుఫాన్ తీవ్రత తగ్గే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం మురసు తుఫాన్‌పై తాజా సమాచారాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ తుఫాన్ ప్రభావంతో ఈ రోజు (మంగళవారం).. బాపట్ల, గుంటూరు, కృష్ణా, పల్నాడు, ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

ఈ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. నవంబర్ 3వ తేదీ మధ్య ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇక నవంబర్ 4వ తేదీన మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని చెప్పింది.

మురసు తుఫాన్ ప్రభావంతో బాపట్ల జిల్లాలో అత్యధికంగా 56.95 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని రాష్ట్ర ప్రభుత్వం వివరించింది. ఈ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరావాస చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది. తాజా నివేదిక ప్రకారం 10,805 మంది నిరాశ్రయులు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్నారని పేర్కొంది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వైద్య బృందాలతోపాటు 108, 102, 104 అంబులెన్సులు అందుబాటులో ఉంచామని చెప్పింది. ఇక తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రసవానికి గడువు సమీపించిన గర్భిణులను ముందస్తు జాగ్రత్తలో భాగంగా సమీప వైద్య కేంద్రాలకు తరలించామని చెప్పింది.

మురసు తుఫాన్ ప్రభావంతో.. ప్రాథమిక అంచనాల ప్రకారం 30,661 హెక్టార్ల వరి, 21,474 హెక్టార్ల పత్తి, 605 హెక్టార్ల మొక్కజొన్న పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందని ఏపీ ప్రభుత్వం వివరించింది. ఇక తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు విద్యుత్ శాఖ ప్రత్యేక బృందాల ఏర్పాటు చేసిందని పేర్కొంది. సాగునీటి చెరువులు, రిజర్వాయర్లు, దిగువ ప్రాంతాల్లో వరద పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. తెగిపడిన విద్యుత్ తీగలు, నేలకొరిగిన చెట్లు, నీటితో నిండిన రహదారులకు దూరంగా ఉండాలని ప్రజలకు ప్రభుత్వం సూచించింది. బలహీనమైన ఇళ్లు, పూరిళ్లు, రేకుల షెడ్లలో నివసించే వారు అధికారుల సూచనల మేరకు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని స్పష్టం చేసింది.





స్నేహం కోసం సాహసం.. లక్ష్మికి జగన్ భరోసా

ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పిన వైసీపీ అధినేత
మెరుగైన వైద్య ఖర్చులు పార్టీ భరిస్తుంది
లక్ష్మి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం: వైఎస్ జగన్

అనంతపురం జిల్లా, గ్లోబల్ వార్త:

రాప్తాడు ఘటనలో తన స్నేహితురాలిని రక్షించేందుకు ప్రాణాలకు తెగించి సాహసం ప్రదర్శించిన విద్యార్థిని లక్ష్మిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. చిన్న వయసులోనే అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించి స్నేహితురాలి ప్రాణాలను కాపాడేం దుకు ప్రయత్నించిన లక్ష్మిని అభినందించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం కోసం అయ్యే ఖర్చును వైఎస్సార్‌సీపీ భరిస్తుందని హామీ ఇచ్చారు.

ధైర్యసాహసాలను అభినందించిన జగన్

లక్ష్మితో ఫోన్‌లో మాట్లాడిన వైఎస్ జగన్ ఆమె ధైర్యాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. చిన్న వయసులోనే తన ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా స్నేహితురాలిని కాపాడేందుకు ముందు కు రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇలాంటి కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, ఆత్మవిశ్వాసంతో చికిత్స తీసుకోవాలని సూచిం చారు. లక్ష్మికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను వైఎస్సార్‌సీపీ తరఫున అందిస్తామని జగన్ స్పష్టం చేశారు. వైద్య ఖర్చుల తో పాటు ఆమె కుటుంబానికి కూడా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైతే ప్రైవేటు ఆసుపత్రిలో మరింత మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులను ఆదేశించారు. లక్ష్మి ఆరోగ్య పరిస్థితి, ప్రస్తుతం అందుతున్న చికిత్స వివరాలను వైద్యులతో మాట్లాడి తెలుసుకోవాలని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని జగన్ ఆదేశించారు. అవసరమైన వైద్య సహాయం అందేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచిం చారు. చికిత్స విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు.

స్నేహబంధానికి నిదర్శనం

చికిత్స పొందుతున్న సమయంలోనూ తన స్నేహితురాలు గోపిక ఆరోగ్య పరిస్థితి గురించి లక్ష్మి అడిగి తెలుసుకోవడం ఆమె స్నేహభావానికి నిదర్శనమని జగన్ పేర్కొన్నారు. లక్ష్మి త్వరగా కోలుకుని తిరిగి చదువుపై దృష్టి పెట్టాలని ఆకాం క్షించారు. చదువుతో పాటు ఆమె కుటుంబానికి అవసరమైన సహాయ సహకారా లను కూడా పార్టీ తరఫున అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో స్నేహితురాలిని రక్షించేందుకు సాహసం ప్రదర్శించిన లక్ష్మికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విస్తృత చర్యలు

పులివెందులలో ఎన్నికల అనంతరం పటిష్ట నిఘా
పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తం రాజు

గ్లోబల్ వార్త – పులివెందుల



పులివెందుల మునిసిపల్ ఎన్నికల ముగింపు నేపథ్యంలో వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విస్తృత చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,ఐపీఎస్ ఆదేశాల మేరకు పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తం రాజు పర్యవేక్షణలో పోలీసులు పట్టణంలో మైక్ ద్వారా ముమ్మర అవగాహన ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం పట్టణంలో పోలీస్ యాక్ట్ సెక్షన్ 30, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్–ఎస్) సెక్షన్ 163 అమలులో ఉన్నాయని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎన్నికల ఫలితాల నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీలు,ఊరేగింపులు, బహిరంగ సభలు, సమా వేశాల నిర్వహణపై పూర్తి నిషేధం విధించారు. బాణసంచా కాల్చడం, రెచ్చగొట్టే నినాదాలు చేయడం,ఇతర పార్టీల నాయకులు లేదా శ్రేణులను కించపరిచేలా వ్యవహరించడం నేరమని రాజకీయ పార్టీల కార్యకర్తలు, అభిమానులు పరస్పర ఘర్షణలకు తావిచ్చేలా ప్రవర్తించరాదని సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత పోస్టులు, అసత్య ప్రచారాలు,ెంచ్చగొట్టే సందేశాలను వ్యాప్తి చేస్తే సైబర్ నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తారని గత వివాదాలను ప్రస్తావిస్తూ ఎవరైనా ఘర్షణలకు దిగితే ఉపేక్షిం చేది లేదన్నారు. పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేం దుకు ప్రజలంతా సహకరించాలని ఏదైనా అను మానాస్పద కదలికలు కనిపించినా, శాంతిభద్రత లకు విఘాతం కలిగే అవకాశం ఉన్నా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అత్యవసర సమయాల్లో డయల్ 112కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసినప్పటికీ పట్టణంలో పోలీసు పహారా, పటిష్ట బందోబస్తు కొనసాగుతుందని అర్బన్ సీఐ పురుషోత్తమ రాజు స్పష్టం చేశారు. పౌరులంతా సంయ మనం పాటిస్తూ శాంతిభద్రతల పరి రక్షణకు పోలీసు విభాగానికి పూర్తి సహకారం అందించాలని జిల్లా పోలీసు కార్యాలయం కోరింది.

సామాజిక మాధ్యమాల్లో మనీ రిక్వెస్టులకు.. స్పందించవద్దు..

ప్రజలను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

గ్లోబల్ వార్త – కడప



సామాజిక మాధ్యమాల్లో జిల్లా కలెక్టర్ వారి పేరుతో.. పేక్ అకౌంట్ల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నట్లు.. తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి తప్పుడు మెసేజీలకు ఎవరూ స్పం దించవద్దని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటన ద్వారా ప్రజలను హెచ్చరించారు. తాజాగా.. తన పేరుతో వాట్సాప్ బిజినెస్ అకౌంట్ ద్వారా.. డబ్బులు అడుగు తున్నట్లు కూడా తమ దృష్టికి వచ్చిందని.. ఇలాంటి ఫేక్ అకౌంట్ల రిక్వెస్టులకు ఎవరూ కూడా స్పందించ వద్దని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మెసేజీలు ఎవరికైనా వస్తే.. జిల్లా కలెక్టర్ కార్యాల యంలో తెలియజేయాలని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై జిల్లా సైబర్ పోలీసు యంత్రాంగం ప్రత్యేక నిఘా ఉంచిందని.. నేరాలకు పాల్పడే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ

గ్లోబల్ వార్త – కడప ఏపీలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతున్నాయి. వైసీపీ అధి నేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా కడపలో పలు మున్సిపాలిటీల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. జిల్లాలో మొత్తం నాలుగు మున్సిపాలిటీలను టీడీపీ కైవసం చేసుకుంది. బద్వేల్ మున్సిపాలిటీలో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. రాజంపేట మున్సిపాలిటీలోనూ టీడీపీ విజయం సాధించి మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. రాయచోటిలో మున్సిపాలిటీని కూడా టీడీపీ కైవసం చేసుకుంది. మైదుకూరు మున్సిపాలిటీలోనూ టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఇక ఎర్రగుంట్ల మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో నాలుగు చోట్ల టీడీపీ, ఒక చోట బీజేపీ గెలుపొందినట్లైంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో టీడీపీ, బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఆయా ప్రాంతాల్లో విజయం సాధించిన అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలకు సిద్ధమవుతున్నారు.

ఎమ్మిగనూరులో టీడీపీ విజయభేరి

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా మాచాని సునీత ఘన విజయం
21,500 ఓట్ల భారీ మెజారిటీతో ప్రత్యర్థిపై పైచేయి
టీడీపీ శ్రేణుల్లో వెల్లివిరిసిన ఆనందోత్సాహాలు



కర్నూలు, గ్లోబల్ వార్త: ఎమ్మిగనూరు మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసింది. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి గా బరిలోకి దిగిన టీడీపీ నాయకురాలు మాచాని సునీత 21,500 ఓట్ల భారీ మెజా రిటీతో విజ యం సాధించారు. ప్రత్యర్థులపై స్పష్ట మైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ ఆమె గెలుపొం దడంతో ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో టీడీపీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఈ ఫలితంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

భారీ మెజారిటీతో విజయకేతనం

ఎమ్మిగనూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానానికి జరిగిన ఎన్నికల్లో మాచాని సునీత మొదటి నుంచీ విజయంపై ధీమాతో ఉన్నారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం ఆమె 21,500 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించినట్లు వెల్లడైంది. ప్రత్యర్థి అభ్యర్థుల కంటే గణనీయమైన ఆధిక్యం సాధించడం ఈ ఎన్నికల్లో ప్రధాన ఆక ర్షణగా నిలిచింది. మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని టీడీపీ దక్కించుకోవడంతో పట్టణ రాజ కీయాల్లో ఈ ఫలితం ప్రాధాన్యత సంతరించుకుంది. మాచాని సునీత విజయం ఖరారు కావడంతో టీడీపీ శ్రేణుల్లో సంబరాలు మొదలయ్యాయి. నాయకులు, కార్యకర్తలు పరస్పరం అభినంద నలు తెలుపుకుంటూ విజయోత్సవాలు నిర్వహిం చారు. పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీ రావడంతో స్థానిక నాయకత్వంలోనూ ఉత్సాహం నెలకొంది. ఎన్నికల్లో తమకు మద్దతుగా నిలిచిన ఓటర్లకు పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపాయి.

పెరిగిన బాధ్యతలు.. అభివృద్ధిపై ఆశలు

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా మాచాని సునీత విజయం సాధించడంతో ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధిపై ప్రజల్లో కొత్త ఆశలు నెలకొన్నాయి. తాగునీటి సరఫరా, పారిశుధ్యం, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, పట్టణ మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి సమస్యల పరిష్కారంపై ప్రజలు ఆశలు పెట్టు కున్నారు. ఎన్నికల్లో లభించిన ప్రజా మద్దతుకు అనుగుణంగా పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. మొత్తంగా ఎమ్మిగనూరు మున్సిపల్ ఎన్నికల్లో మాచాని సునీత సాధించిన భారీ మెజారిటీ టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కొత్త పాలకవర్గం ఎలాంటి కార్యాచరణతో ముందుకు సాగుతుందోనని పట్టణ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



భారీ మెజార్టీతో చైర్‌పర్సన్‌గా తూగుట్ల గీతా కుమారి గెలుపు

పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ చారిత్రక విజయం

గ్లోబల్ వార్త – పులివెందుల

వైఎస్సార్ జిల్లా రాజకీయాల్లో పెను సంచలనం నమోదైంది. పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) చారిత్రక విజయం సాధించి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల పోరులో టీడీపీ తరఫున చైర్‌పర్సన్ అభ్యర్థిగా బరిలోకి దిగిన తూగుట్ల గీతా కుమారి, తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) అభ్యర్థి వై.ఎస్. ప్రమీలమ్మపై ఏకంగా 13,898 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.?కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అధికారికంగా ఫలితాలను వెల్లడించి, తూగుట్ల గీతా కుమారి గెలుపొందినట్లు ధ్రువీకరణ పత్రం అందజేశారు.

పులివెందుల మున్సిపాలిటీలో టిడిపి గెలుపు హర్షనీయం

గ్లోబల్ వార్త – సింహాద్రిపురం



పులివెందుల మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థి గీతా కుమారి గెలుపు హర్షణీయమని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి లోమడ మురళీమోహన్ యాదవ్, ఎంపీటీసీ నాగజ్యోతి పేర్కొన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్, పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు గెలిపించారన్నారు. పులివెందులలో తొలిసారి టిడిపి జెండా ఎగురవేయడం ఎంతో సంతోషించదగ్గ పరిణామం ఉన్నారు. రాబోయే రోజులలో జరిగే ఎన్నికలలో టిడిపి జరిగే ఎన్నికలలో టిడిపి గెలవడం తథ్యమని వారు పేర్కొన్నారు.



జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో మంత్రి సవిత రోడ్‌షో

గ్లోబల్ వార్త – పెనుగొండ

పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో భాగం గా చివరి రోజు మంత్రి సవిత రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి బలపరిచిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్‌షోలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నీటిని ఆదా చేద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

గ్లోబల్ వార్త – పులివెందుల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు నవంబర్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు (దీ=xజూ ాబఝ్ఝుఅఝుఎశ్రీవ ాఅటవర్ఎశ్రీవ ఔవవనె--2026) లో భాగంగా మంగళవారం పులివెందుల మోటారు వాహనాల తనిఖీ అధికారి కార్యాలయంలో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కార్యాలయ సిబ్బందికి, వాహనదారులకు ప్రజలకు మిషన్ లైఫ్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు. నీరు జీవకోటికి అత్యంత అవసరమైన సహజ వనరని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. నీటి వృథాను అరికట్టడం, నీటి కుళాయిల లీకేజీలను నివారించడం, తాగునీటిని సక్రమంగా వినియోగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, విద్యుత్ పొదుపు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, పరిసరాల పరిశుభ్రత సహజ వనరుల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల తనిఖీ అధికారి, కార్యాలయ సిబ్బంది, వాహనదారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



దోర్నాలలో కూటమి ఎన్నికల ర్యాలీ హోరు

వేలాదిగా తరలివచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు
పసుపుమయంగా మారిన పట్టణ వీధులు
జడ్పీ చైర్మన్ అభ్యర్థి కందుల రామిరెడ్డికి మద్దతుగా నేతల ప్రచారం

మార్కాపురం జిల్లా,గ్లోబల్ వార్త :

మార్కాపురం జిల్లా దోర్నాల పట్టణంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. కూటమి అభ్యర్థుల తరఫున నిర్వహించిన భారీ ఎన్నికల ర్యాలీతో పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీలో పాల్గొన్నారు. పసుపు జెండాలు, పార్టీ నినాదాలతో దోర్నాల పట్టణ వీధులు పసుపుమయంగా మారాయి. మార్కాపురం జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థి కందుల రామిరెడ్డికి మద్దతుగా నిర్వహించిన ఈ ర్యాలీకి కూటమి ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్సీ, ఎన్నికల పరిశీలకుడు బీటీ నాయుడు, కనిగిరి ఎమ్మెల్యే, పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, జడ్పీటీసీ అభ్యర్థి కందుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. నవంబర్ 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటర్లు మద్దతు పలకాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థిగా బరిలో ఉన్న కందుల రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రధాన నాయకులంతా ఒకే వేదికపైకి రావడంతో కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించింది. భారీ సంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొంటూ కూటమి అభ్యర్థులకు మద్దతుగా నినాదాలు చేశారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ప్రచార ర్యాలీ ఎన్నికల వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. నాయకులు, కార్యకర్తల సందడితో దోర్నాలలో పండుగ వాతావరణం నెలకొంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కూటమి నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లను కలుస్తూ తమ అభ్యర్థులకు మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ భారీ ర్యాలీతో దోర్నాలలో ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకుంది.



నందికొట్కూరులో వైసీపీ విజయభేరి

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎస్. ఫాతిమా బీ ఘన విజయం
2,634 ఓట్ల మెజారిటీతో గెలుపు
32 వార్డులకు గాను 23 వైసీపీ ఖాతాలోకి.. టీడీపీకి 9 స్థానాలు

కర్నూలు, గ్లోబల్ వార్త: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కూటమి పార్టీలు ఆధిక్యం ప్రదర్శిస్తున్న వేళ కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు మున్సిపాలిటీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని వైసీపీ కైవసం చేసుకోవడంతో పాటు, అత్యధిక వార్డుల్లోనూ తన అభ్యర్థులను గెలిపించుకుంది. చైర్‌పర్సన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఎస్. ఫాతిమా బీ తన ప్రత్యర్థిపై 2,634 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో మొత్తం 32 వార్డులు ఉండగా, వాటిలో 23 వార్డులను వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు తొమ్మిది వార్డుల్లో విజయం సాధించారు. దీంతో మున్సిపాలిటీలో వైసీపీకి స్పష్టమైన ఆధిక్యం లభించింది. చైర్‌పర్సన్ స్థానంతో పాటు అత్యధిక వార్డులను దక్కించుకోవడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

రాష్ట్రవ్యాప్త ఫలితాలకు భిన్నంగా తీర్పు

రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల ఎన్నికల ఫలితాల్లో కూటమి పార్టీలు ఆధిక్యం ప్రదర్శిస్తున్న నేపథ్యంలో నందికొట్కూరు ఫలితం రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తున్న ఎన్నికల ఫలితాల సరళికి భిన్నంగా ఇక్కడ ఓటర్లు వైసీపీకి మద్దతు పలికారు. దీంతో నందికొట్కూరు మున్సిపాలిటీ ఫలితం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నందికొట్కూరులో వైసీపీ విజయం వెనుక యువ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కీలక పాత్ర పోషించినట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికల ప్రచారం, పార్టీ అభ్యర్థుల విజయానికి ఆయన చేసిన ప్రయత్నాలు ఫలితంపై ప్రభావం చూపినట్లు వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా నందికొట్కూరు మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ 23 వార్డులతో పాటు చైర్‌పర్సన్ స్థానాన్ని దక్కించుకోవడం ఆ పార్టీకి ఊరటనిచ్చింది. ప్రజలు అందించిన తీర్పును గౌరవిస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది.



మాజీ ఎమ్మెల్యేపై ఫోర్జరీ ఆరోపణలు

పోలీసులకు ఫిర్యాదు చేయనున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

గ్లోబల్ వార్త – ప్రొద్దుటూరు

వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తన సంతకాన్ని,లెటర్ ప్యాడ్‌ను ఫోర్జరీ చేసి తప్పుడు ప్రచారానికి చేస్తున్నాడని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీలకు కాకుండా ఓసీ జనరల్‌కు కేటాయిం చాలని,తన తమ్ముడు రాఘవరెడ్డికి ఆ పదవి ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ శాఖ మంత్రి నారా తయణకు రాసినట్లుగా ఒక నకిలీ లేఖను సృష్టించి ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఈ దొంగ లేఖ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు స్పష్టం చేశారు.బీసీల సంక్షేమంపై మాట్లాడే హక్కు రాచమల్లుకు లేదని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి విమర్శించారు.గత వైసీపీ హయాంలో భీమునిపల్లి లక్ష్మీదేవిని మున్సిపల్ చైర్మన్ చేసినప్పటికీ,ఆమెను కేవలం సంతకాలకే పరిమితం చేసి నిర్ణయాలన్నీ రాచమల్లు కుటుంబ సభ్యులు తీసుకున్నారని మండిపడ్డారు.చివరికి ఆమె ఎన్నికల ఖర్చు కోసం తన ఇల్లు కూడా అమ్ముకోవాల్సి వచ్చిందని వరదరాజుల రెడ్డి తెలిపారు.ఫోర్జరీ సంతకాలు చేయడం,దొంగ లేఖలతో ప్రజలను, బీసీ వర్గాలను తప్పుదోవ పట్టించడం రాచమల్లుకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని,పార్టీపై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని రాచమల్లు కు హెచ్చరించారు..

కాబోయే టీచర్లకు కొత్త బాధ్యతలు!

డిగ్రీ రావాలంటే కొందరికి అక్షరజ్ఞానం నేర్పాల్సిందే.

రెండేళ్ల కోర్సులో వారు ఐదుగురిని తీర్చిదిద్దాలి/

సామాజిక బాధ్యతగా టీచింగ్ వృత్తి



తాజా మార్గదర్శకాలను సిద్ధం చేసిన ఎన్సీటీఈ ఉపాధ్యాయ విద్యలో చేరినవారికి కేంద్ర విద్యా శాఖ కొత్త బాధ్యతలు అప్పగించింది. ఉపా ధ్యాయ విద్యలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు తమ కోర్సును పూర్తి చేసుకుని పట్టా చేత పట్టుకుని వెళ్లాలంటే కొన్ని బాధ్యతలు నిర్వర్తించాలని సూచించింది. పట్టా పొందాలంటే కనీసం ఐదుగురు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాల్సిందేనని తేల్చిచెప్పింది.

కేవలం తరగతి గదుల్లో పాఠాలు నేర్పు కోవడం, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం మాత్రమే ఉపాధ్యాయ విద్యకు సరిపోదని, సమాజంలో నిరక్షరాస్యత నిర్మూలనలోనూ భవిష్యత్ ఉపా ధ్యాయులు భాగస్వాములు కావాలన్న లక్ష్యంతో ఈ కొత్త నిబంధనను తీసుకొచ్చింది. ఉపా ధ్యాయ విద్యాసంస్థల్లో (టీఈఐ) చదువుతున్న విద్యార్థులు తప్పనిసరిగా అక్షరాస్యత కార్య క్రమాల్లో పాల్గొనేలా కేంద్ర విద్యాశాఖ రూపొం దించిన 32 పేజీల మార్గదర్శకాలను జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్సీటీఈ) అందు బాటులోకి తెచ్చింది. ఉల్లాస్ – నవభారత్ సాక్ష రత కార్యక్రమంలో భాగంగా ఈ మార్గదర్శ కాలను రూపొందించింది. జాతీయ స్థాయిలో ఎన్సీటీఈ గుర్తింపు పొందిన ఉపాధ్యాయ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థి లందరికీ ఈ నిబంధనలు అమలుకానున్నాయి. దేశవ్యాప్తంగా 15,509 గుర్తింపు పొందిన ఉపాధ్యాయ విద్యా సంస్థలు ఉండగా, వాటిలో 17,84,326 సీట్లు అందు బాటులో ఉన్నాయి. ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఐటీఈపీ), డీఎ ల్ఎడ్, బీపీఈడీ, బీఈడీ, ఎంఈడీ, ఎంపీఈడీ తదితర కోర్సులను ఈ సంస్థలు నిర్వహిస్తున్నాయి...

కోర్సును బట్టి బాధ్యతలు...

విద్యార్థి ఉపాధ్యాయులు ఎంతమందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే విషయాన్ని వారు అభ్యసిస్తున్న కోర్సు కాలవ్యవధిని బట్టి నిర్ణయించారు. రెండేళ్ల ఉపాధ్యాయ కోర్సు విద్యార్థులు కనీసం ఐదుగురికి అక్షరజ్ఞానం నేర్పాలి. మూడేళ్లకోర్సు విద్యార్థులు కనీసం ఆరుగురిని, నాలుగేళ్ల కోర్సు విద్యార్థులు కనీసం ఎనిమిది మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి. కేవలం బోధన చేయడంతో ఈ బాధ్యత పూర్తయినట్లు కాదు... తాము బోధించిన అభ్యాసకులు పునాది అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞాన మూల్యాంకన పరీక్ష(ఎఫ్ఎల్ఎన్ఎటీ)కు హాజరై ఉత్తీర్ణులై, ఉల్లాస్ కార్యక్రమం కింద అక్షరాస్యులుగా ధ్రువీకరణ పొందాల్సి ఉంటుంది. అప్పుడే సంబంధిత విద్యార్థి ఉపాధ్యాయులకు గ్రేడ్లు కేటాయిస్తారు.

అంటే విద్యార్థులు ఎంతమందికి పాఠాలు చెప్పారు అనే దానికంటే,వారిలో ఎంత మంది అక్షరాస్యులయ్యారన్నదే కీలకం. పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేసేందుకు ఉపాధ్యాయ విద్యా సంస్థలు స్థానిక పాఠశాలలు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సమాజసేవా సంస్థలతో సమన్వయం చేసుకోవాలని మార్గ దర్శకాల్లో స్పష్టంగా పేర్కొంది. నిరక్షరాస్యులను గుర్తించడం, వారికి బోధించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం, మూల్యాంకన పరీక్షలకు హాజరయ్యేలా చూడటం వంటి బాధ్యతలను సమన్వయంతో నిర్వహించాల్సి ఉంటుంది. విద్యార్థి ఉపాధ్యాయులు తాము గుర్తించిన నిరక్ష రాస్యుల వివరాలతో ప్రత్యేక రికార్డును నిర్వ హించాలి. వారికి బోధించిన విధానం, నేర్చు కునే క్రమంలో సాధించిన పురోగతి, బోధనా అనుభవాలు, అభ్యాసకుల అభివృద్ధికి సంబం ధించిన నివేదికలను సిద్ధం చేయాలి. తమ బోధనా అనుభవాలపై ప్రతిబింబ నివేదికను కూడా సమర్పించాల్సి ఉంటుంది.

ఉపాధ్యాయ విద్య... సామాజిక బాధ్యత...

2022-23లో ప్రారంభమైన ఉల్లాస్ కార్యక్రమం దేశంలో వయోజన అక్షరాస్యతను పెంపొందించడమే లక్ష్యంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయ విద్యతో అనుసంధా నించడం ద్వారా నిరక్షరాస్యత నిర్మూలనకు దోహదపడగలదని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా పని చేయబోయే వారిలో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు, విద్యకు దూరంగా ఉన్నవారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే దిశగా ఈ మార్గదర్శకాలు రూపొందించింది. దీంతో ఉపా ధ్యాయ విద్యార్థులకు ఇకపై కళాశాల తరగతి గదులతో పాటు సమాజంలోనూ పాఠాలు చెప్పాల్సిన బాధ్యత ఏర్పడనుంది. ఉపా ధ్యాయ పట్టా సాధించడానికి విద్యా ప్రమా ణాలతో పాటు సామాజిక అక్షరాస్యత సాధన కూడా తప్పనిసరి అర్హతగా మారనున్నది..

ఆదోనిలో పార్టీలకు షాక్.. స్వతంత్ర అభ్యర్థికి పీఠం



గ్లోబల్ వార్త – కర్నూలు : ఆదోని మున్సిపల్ ఎన్నికల ఫలితం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తించింది. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ స్వతంత్ర అభ్యర్థి స్వప్న నాయకర్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. సుమారు నాలుగు వేల ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి తన సత్తా చాటారు. జనసేన రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆమె స్వతంత్రంగా పోటీ చేసి విజయాన్ని అందుకోవడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మల్లప్ప నాయకర్ సతీమణి అయిన స్వప్న నాయకర్ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచి ప్రధాన పార్టీల అభ్యర్థులకు గట్టి పోటీ ఇచ్చారు. టీడీపీ, వైసీపీ వర్గాలు వేసుకున్న రాజకీయ అంచనాలను తలకిందులు చేస్తూ ఆమె విజయం సాధించారు. ముఖ్యంగా ఆదోనిలో టీడీపీకి ఉన్న పట్టును సవాల్ చేస్తూ స్వతంత్ర అభ్యర్థి చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జనసేన రెబల్గా స్వప్న నాయకర్ ఎన్నికల బరిలో నిలవడంతో ఆ పార్టీకి చైర్మన్ పీఠం దక్కే అవకాశాలు ఉన్నాయనే చర్చ సాగింది. అయితే స్వతంత్ర అభ్యర్థిగా ఆమె విజయం సాధించడంతో జనసేనకు చివరి నిమిషంలో చైర్మన్ సీటు చేజారినట్లయింది. మరోవైపు టీడీపీ, వైసీపీ శిబిరాలు కూడా ఈ ఫలితంతో అనూహ్య పరిస్థితిని ఎదుర్కొన్నాయి. స్వప్న నాయకర్ విజయం వెనుక భారీ స్థాయిలో క్రాస్ ఓటింగ్ జరిగిందనే చర్చ స్థానిక రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన ఓటర్లు, స్థానిక రాజకీయ సమీకరణాలు ఈ ఫలితాన్ని ప్రభావితం చేశాయా అనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఏదేమైనా ఆదోని మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించడం ప్రధాన పార్టీలకు గట్టి రాజకీయ సంకేతంగా మారింది.

ఆత్మకూరు మున్సిపాలిటీలో టీడీపీ ఘన విజయం

ఆ పార్టీ అభ్యర్థికి 2,206 ఓట్ల మెజారిటీ

గ్లోబల్ వార్త – నెల్లూరు: ఆత్మకూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి డాక్టర్ బొమ్మిరెడ్డి షకీలా 2,206 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మంగళ వారం ఉదయం ప్రారంభమైన ఓట్ల లెక్కింపు మధ్యాహ్నానికి పూర్తయింది. ఆత్మకూరు మున్సిపాలిటీలో మొత్తం 28 వార్డులు ఉండగా.. ఒక వార్డులో టీడీపీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎన్నికల్లో మరో 11 వార్డులను కైవసం చేసుకుంది. కూటమి పార్టీలైన బీజేపీ 1, జనసేన 3 స్థానాల్లో విజయం సాధించాయి. కూటమి ప్రత్యర్థి వైసీపీ మాత్రం కేవలం 10 స్థానాలకే పరిమితమైంది. మరోవైపు, స్వతంత్ర అభ్యర్థి ఒక వార్డును, సీపీఎం మరో స్థానాన్ని కైవసం చేసుకుంది.

లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన పి.అరుణ్ బాబు

గ్లోబల్ వార్త - ధర్మవరం

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలోని బి.ఎస్.ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల పరిశీలకులు (ఎలక్షన్ అబ్జర్వర్) పి.అరుణ్ బాబు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా, కౌంటింగ్ టేబుళ్ల అమరిక అభ్యర్థుల/ఏజెంట్ల ప్రాంగణాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని కౌంటింగ్ సిబ్బందికి ఆదేశించారు. లెక్కింపు కేంద్రంలో పాల్గొనే కౌంటింగ్ ఏజెంట్లు, అధికారులు, మీడియా ప్రతినిధులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, సమాచార కేంద్రం వంటి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రం చుట్టూ బలమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య,ధర్మవరం తహశీల్దార్ దేవరాజు,మున్సిపల్ అధికారులు, మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఆశించి ఆదరించినందుకు కృతజ్ఞతలు

పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

గ్లోబల్ వార్త - పులివెందుల



పులివెందుల పట్టణ అభివృద్ధిని ఆశించి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతర కృషి చేస్తామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని మున్సిపల్ పోరులో పులివెందులలో 40 వార్డులకు గాను 37 వార్డులలో అప్రతిహత విజయాలను సొంతం మరియు కూటమి చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీతా కుమారి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల ఈ విజయానికి కారకులైనటువంటి ప్రజలకు మరియు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ దశాబ్దాల కుటుంబ పాలనకు పులివెందుల ప్రజలు ఓటు హక్కు ద్వారా వీడ్కోలు పలికారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పులివెందుల పట్టణ పరిధిలో అస్తవ్యస్త విధానాలను సరిదిద్దే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అయినప్పటికీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఈ సందర్భంగా విజయం సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తూ మరియు ప్రజలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజా సేవే పరమావధిగా నిరంతరం పనిచేస్తా

పులివెందుల మున్సిపల్ చైర్ పర్సన్ తూగుట్ల గీతా కుమారి

గ్లోబల్ వార్త - పులివెందుల



పులివెందుల పురప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజాసేవయే పరమావధిగా ముందుకెళ్తామని, అన్ని రకాలుగా అండదండలు అందించిన టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, పట్టణ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు మరియు పట్టణ పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత నిచ్చే ప్రయత్నం చేస్తామని పులివెందుల మున్సిపల్ చైర్పర్సన్ గీతా కుమారి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను ఆదరించి,భారీ మెజారిటీతో గెలిపించిన పట్టణ ప్రజలకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పులివెందుల పురపోరులో అనేక ఉత్కంఠభరిత మైన నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల ప్రక్రియ ముగిసినప్పటికీ మంగళవారం ఉదయం హైకోర్టు వెలువరించిన తీర్పు మేరకు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైన అనంతరం తమదైన శైలిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ విజయం పులివెందుల ప్రజల విజయమని, ప్రజలు అందించిన ఈ విజయానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తనకు రాజకీయంగా మార్గదర్శనం చేస్తూ పూర్తి అండదండలు అందించిన టీడీపీ నేత బీటెక్ రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పులివెందుల పట్టణ సమగ్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతి వార్డులోని ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని,వాటిని సత్వరమే పరిష్కరించేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ?ముఖ్యంగా పట్టణంలో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సరఫరా, అంతర్గత రహదారుల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణకు తొలి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రాజకీయాలకు అతీతంగా పులివెందులను రాష్ట్రంలోనే ఒక ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.




పులివెందుల ప్రాంతాభివృద్ధే మా ధ్యేయం

బీటెక్ రవి, మారెడ్డి లతరెడ్డి

గ్లోబల్ వార్త - పులివెందుల

పులివెందుల మండల జడ్పీ టీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ కి మద్దతుగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి , పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రాంతంలోని ఎర్రబల్లె చెరువుకు నీటి అవసరం అత్యంత కీలకమని, కుప్పం ప్రాంతానికి వెళ్లే నీటిని గేట్లు ఎత్తి డైవర్ట్ చేసి ఎర్రబల్లె చెరువు నింపే బాధ్యతను తాము తీసుకున్నామని తెలిపారు. ఎలక్షన్లు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ప్రాంత అభివృద్ధి, చెరువులు నిండడం మరియు ప్రజల సంక్షేమం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎంతగా విన్నవించుకున్నా పట్టించుకోలేదని, కానీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో కూటమి నాయకుల సహకారంతో చెరువుల నింపేందుకు ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. స్థానిక రైతులు, ప్రజలు పార్టీలకంటే ప్రాంత అభివృద్ధి కోసం తమకు సహకరించాలని కోరుతూ, రాబోయే రోజు ల్లోనూ ఈ ప్రాంతం కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పులివెందుల మండల అధ్యక్షుడు మర్తల జగన్మోహన్ రెడ్డి, ఈ కొత్తపల్లె ఎంపీటీసీ పుష్పనాథ రెడ్డి, పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి, యోగ నంద రెడ్డి, బాబు రెడ్డి, కూటమి, నాయకులు పాల్గొన్నారు.



గూడూరులో కమలం వికాసం

చైర్‌పర్సన్ అభ్యర్థి దామం సునీతాబాయి ఘన విజయం

గ్లోబల్ వార్త, కర్నూలు : కర్నూలు జిల్లాలోని గూడూరు నగర పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయభేరి మోగించింది. బీజేపీ చైర్‌పర్సన్ అభ్యర్థి దామాం సునీతాబాయి ఘన విజయం సాధించారు. చివరి రౌండ్ ఓట్ల లెక్కింపు అనంతరం ఆమె 1,463 ఓట్ల ఆధిక్యంతో ప్రత్యర్థిపై గెలుపొందినట్లు ఎన్నికల ఫలితాలు వెల్లడించాయి. చివరి రౌండ్ వరకు ఉత్కంఠగా సాగిన ఓట్ల లెక్కింపులో సునీతాబాయి స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించారు. దీంతో గూడూరు నగర పంచాయతీలో బీజేపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. విజయం ఖరారు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. గూడూరులో బీజేపీ సాధించిన ఈ విజయం జిల్లాలో స్థానిక రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

పులివెందుల 20వ వార్డు కౌన్సిలర్‌గా మునివర్ధన్ యాదవ్



గ్లోబల్ వార్త – పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్ స్థానానికి జరిగిన ఎన్నికల్లో మునివర్ధన్ యాదవ్ 378 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఉదయం ప్రారంభ మైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదటి నుంచి చివరి వరకు ఎంతో ఉత్కంఠభరితంగా సాగింది. ప్రారంభ రౌండ్ల నుంచే స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచిన మునివర్ధన్ యాదవ్, తన సమీప ప్రత్యర్థిపై స్పష్టమైన విజయ భేరి మోగించారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

విజయం అనంతరం మునివర్ధన్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బీఫామ్ ఇచ్చిన బీటెక్ రవి, కి ఈ గెలుపు ఆయనకు అంకితం అని, ఆయన సహకారం లేనిదే గెలుపు అసాధ్యమని స్పష్టం చేశారు, ఈ అవ కాశాన్ని కల్పించిన పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి తన కుటుంబానికి ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. ఓటు వేసి గెలిపించిన 20వ వార్డు ప్రజలకు, రాత్రిం బవళ్లు శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్డులోని మౌలిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



నెల్లూరు కార్పొరేషన్‌లో కూటమి విజయదుందుభి

డివిజన్లలో కూటమి అభ్యర్థుల ఆధిక్యం.. ప్రత్యర్థులకు ఎదురుదెబ్బ

గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో అంబరాన్నంటిన సంబరాలు

మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి దంపతుల సందడి

గ్లోబల్ వార్త- నెల్లూరు :

నెల్లూరు నగరపాలక సంస్థ ఎన్నికల ఫలితాల్లో కూటమి పార్టీలు ఆధిక్యం ప్రదర్శించాయి. పలు డివిజన్లలో కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ ఫలితాల నేపథ్యంలో గోమతి నగర్‌లోని మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయం వద్ద విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో రాష్ట్ర మంత్రి నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. మంత్రి నారాయణ కుటుంబ సభ్యులు రామదేవి, కుమార్తెలు షరిణి, సింధూ కూడా వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. టీడీపీ విజయోత్సవ గీతాలతో క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ విజయోత్సవాల్లో పాల్గొన్నారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పసుపు జెండాలు, పార్టీ నినాదాలతో కార్యాలయ పరిసరాలు సందడిగా మారాయి. నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేతలు, కార్యకర్తలు పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ విజయోత్సవాలను జరుపుకున్నారు.



బేతంచర్లలో తీవ్ర ఉద్రిక్తత.. లాఠీఛార్జ్

రీకౌంటింగ్ ఆదేశాలపై వైసీపీ అభ్యర్థులు, ఏజెంట్ల ఆందోళన

కమిషనర్‌కు వ్యతిరేకంగా ధర్నా.. భారీగా పోలీసుల మోహరింపు


28 వార్డుల్లో 19 స్థానాల్లో వైసీపీ ఆధిక్యం

గ్లోబల్ వార్త- నంద్యాల : నంద్యాల జిల్లా బేతంచర్ల నగర పంచాయతీ కౌంటింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో రీకౌంటింగ్‌కు ఆదేశించడంపై వైసీపీ అభ్యర్థులు, ఏజెంట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. పరిస్థితి అదుపు తప్పే సూచనలు కనిపించడంతో పోలీసులు రంగంలోకి దిగి ఆందోళనకారులపై లాఠీఛార్జ్ చేశారు. దీంతో కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బేతంచర్ల నగర పంచాయతీలో మొత్తం 28 వార్డులు ఉండగా, వెల్లడైన అధికృతల ప్రకారం వైఎస్సార్‌సీపీ 19 వార్డుల్లో, టీడీపీ తొమ్మిది వార్డుల్లో ముందంజలో ఉన్నాయి. ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్ రీకౌంటింగ్‌కు ఆదేశించడంతో వివాదం మొదలైంది. రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే రీకౌంటింగ్‌కు ఆదేశించారని వైసీపీ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు.రీకౌంటింగ్ పేరుతో బ్యాలెట్లను మార్చే కుట్ర జరుగుతోందని వైసీపీ శ్రేణులు ఆరోపించాయి. ఈ మేరకు కౌంటింగ్ కేంద్రం వద్ద కమిషనర్‌కు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించి ఆందోళనకు దిగాయి. తమ అభ్యంతరాలను పట్టించుకోవా లని, రీకౌంటింగ్ ఆదేశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశాయి.సమాచారం అందుకున్న నంద్యాల జిల్లా ఎస్పీ సంఘటనా స్థలానికి చేరు కోవ డంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారిం ది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కౌంటింగ్ కేంద్రం వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. అయినప్పటికీ ఆందోళన కొనసాగడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేపట్టారు. దీంతో నిరసన కారులు అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ పరిణామాలతో బేతంచర్ల కౌంటింగ్ కేంద్రం వద్ద కొద్దిసేపు గందరగోళం నెలకొంది.

కుప్పం మున్సిపాలిటీలో టీడీపీ ఘన విజయం

చైర్మన్ అభ్యర్థి రాజ్‌కుమార్‌కు

15,630 ఓట్ల భారీ మెజారిటీ



గ్లోబల్ వార్త –చిత్తూరు : చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. టీడీపీ చైర్మన్ అభ్యర్థి రాజ్‌కుమార్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ప్రత్యర్థులపై 15,630 ఓట్ల ఆధిక్యంతో విజయం నమోదు చేసుకున్నారు. ఈ ఫలితంతో కుప్పం మున్సిపాలిటీలో టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఓట్ల లెక్కింపు అనంతరం రాజ్‌కుమార్ విజయాన్ని అధికారులు ప్రకటించడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. భారీ మెజారిటీతో విజయం సాధించడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. పట్టణంలోని పలుచోట్ల కార్యకర్తలు విజయోత్సవాలు నిర్వహించారు. కుప్పం మున్సిపల్ ఎన్నికల ఫలితం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

రాప్తాడు బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై స్పందించిన వైద్య శాఖామంత్రి

గ్లోబల్ వార్త - అమరావతి :



రాప్తాడులో ఉన్మాది ఘాతుకానికి తీవ్ర గాయాలపాలైన బాలిక ఆరోగ్య పరిస్థితిపై వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. 'రాప్తాడు ఉన్మాది బాధితురాలు మాట్లాడుతోందని.. వెంటిలేటర్ తొలగించామని వైద్యులు తెలిపారు. బెంగళూరు లోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతుంది. శస్త్రచికిత్స.. అనంతరం వైద్యులు వెంటిలేటర్ తొలగించారు. వైద్యుల పిలుపునకు స్పందిస్తోందని.. ఒక్కో పదం మాట్లాడుతోందని తెలిపారు. దీంతో ఐసీయూలో హైఫ్లో ఆక్సిజన్ సాయాన్ని క్రమంగా తగ్గిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ముక్కు ద్వారా ఆహారాన్ని సజావుగా స్వీకరిస్తోందని. ఆమె పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే.. బాధితురాలు రక్తహీనతతో బాధపడుతున్న కారణంగా రక్తమార్పిడి చేసినట్లు వైద్యులు తెలిపారు. అవయవాల కదలికలు, ఛాతీ వ్యాయామాల కోసం ఫిజియోథెరపీ చేస్తామన్నారు. యాంటీబయాటిక్స్, నొప్పి నివారణ మందులతో పాటు ఇతర సహాయక చికిత్సలు కొనసాగిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. బాలిక త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నా..' అని మంత్రి పేర్కొన్నారు.



సాయికృష్ణ లాకప్ డెత్ కేసు వైసీపీ ఎంపీ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు

గ్లోబల్ వార్త - ఢిల్లీ : ఏపీలో సంచలనం సృష్టించిన సాయికృష్ణ లాకప్ డెత్ కేసుపై వైసీపీ ఎంపీ గురుమూర్తి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఈ కేసులో ఏపీ డీజీపీ, కమిషనర్లతో పాటు ఇతర ఉన్నతాధికారులను నిందితులుగా చేర్చి విచారించాలంటూ వైసీపీ ఎంపీ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈరోజు జస్టిస్ విక్రమనాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. అయితే సాయికృష్ణ కేసును ఇప్పటికే సీబీఐ విచారణకు అప్పగిస్తూ ఏపీ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఎంపీ గురుమూర్తి దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. హైకోర్టు ఉత్తర్వులలో జోక్యం చేసుకునేందుకు ధర్మాసనం నిరాకరించింది.



టీడీపీలో 15 కుటుంబాలు చేరిక

గ్లోబల్ వార్త - కోటబొమ్మాళి

మండలంలోని నిమ్మాడ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం నందిగాం మండలంలోని కళ్లాడకు చెందిన 15 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరికి మంత్రి అచ్చెన్నాయుడు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో పసుపురెడ్డి శ్యామ్‌సుందరరావు, లతమ్మ, తారమ్మ, సుభద్ర, త్రినాధ రావు, గౌతమి, భారతి, లక్ష్మి, ఉషారాణి, సుబ్బారావు, చంద్రమ్మ, కన కమ్మ, అరుణ కుమారి, భాగ్యలక్ష్మి, భాగవతి పాల్గొన్నారు.

కొయ్యకుండానే కళ్ల వెంట నీరు తెప్పిస్తున్న ఉల్లి

అందుబాటులో లేని ధరలు...కొనలేని నిస్సహాయతలో పేద, మధ్య తరగతి ప్రజలు

ఉల్లి ఘాటెక్కుతోంది. కొయ్యకుండానే కళ్లవెంట నీరు తెప్పిస్తోంది. ఉల్లి లేకుండా ఏ కూర కూడా వండలేని పరిస్థితి. కిలో ఉల్లిగడ్డ రూ. 60నుంచి రూ. 70లకు కొనాలంటే మధ్యతర గతి ప్రజలకు భారంగా మారింది. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ఉల్లిగడ్డ ధర పెరుగుతుండడంతో పేద ప్రజలు కొనలేదని పరిస్థితి నెలకొంది. చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్న కుటుంబాలకు ఏ వస్తువు కొనాలన్న భారంగా మారింది. రైతుబజార్‌లలో ఉల్లి గడ్డ ధర కిలో రూ. 40ఉండడంతో ఫలకనుమా, గౌలిపురా, లాల్ దర్వాజ, చాంద్రాయణగుట్ట బహిరంగ మార్కెట్లలో రూ. 50 నుంచి రూ. 60 వరకు విక్రయిస్తున్నా రు. దీంతో ఉల్లిగడ్డ కొనాలంటేనే మధ్య తరగతి ప్రజలకు భారంగా మారింది. చిన్న సైజ్, నాణ్యత తక్కువ ఉన్న గడ్డను రూ. 50 నుంచి రూ.55కు విక్రయించగా, పెద్ద సైజ్ ఉల్లి గడ్డను రూ. 60కి విక్రయిస్తున్నారు.

ఎల్ నినో ప్రభావమేనా..

ఎల్ నినో కారణంగా వర్షాలు లేక పంటలు పండకపోవడంతో నిత్యావసర సరుకులు ఉల్లిపాయ, కూరగాయలు కొనలేదని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గం చూపించడంలో విఫలమైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హోటళ్లలో ప్యాజ్ నహీ

ఉల్లిగడ్డ ధర పెరగడంతో ఫాస్ట్ ఫుడ్, హోటళ్లు, రెస్టారెంట్లలో ఉల్లిపాయ ముక్కలే కనిపించడం లేదు. బిర్యానీ ప్రియులు బిర్యానీ ఆర్డర్ చేసినా కేవలం కీరా ముక్కలు అడిగితే తప్ప నిమ్మకాయతో సరిపెడు తున్నారు. ఉల్లిపాయ ఉంటేనే బిర్యానీకి రుచి ఉంటుందని బిర్యానీ ప్రియులు అంటున్నారు.మూడు నెలలుగా పెరుగుతున్న ధర

మూడు నెలలుగా ఉల్లిగడ్డ ధర రూ. 60కి పెరిగిపోయింది. దీంతో మూడు నెలల నుంచి ఉల్లిగడ్డలు కొనేటప్పుడు ఆచితూచి వ్యవహరించి కొనుగోలు చేస్తున్నారు. కిరాణషాపులలో మాత్రం ఉల్లిగడ్డను రూ. 60 చొప్పున విక్రయిస్తున్నారు. ఉల్లి ధర పెరగడం గమనించిన కొందరు ప్రజలు ముందుగానే అధిక మొత్తంలో కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ ఉంచుకొని జాగ్రత్త పడ్డారు. గతంలో కూడా ఉల్లి ధర పెరిగినప్పుడు తెలంగాణ ప్రభుత్వం స్పందించి రైతుబజార్‌లలో సబ్సిడీ కేంద్రాలు ఏర్పాటు చేసి తక్కువ ధరకు ఉల్లి అందించారు. ఈ సంవత్సరంలో ప్రభు త్వం ఇంతవరకు సబ్సిడీ కేంద్రాలు ఏర్పాటు చేయలేదని వాపోతున్నారు.



విక్రయాలు తగ్గించాం

నాన్ వెజ్ వంటకాల్లో రుచి ఉండాలంటే ఉల్లిపాయ తప్పనిసరి. ధరలు రూ. 20 నుంచి రూ. 30 ఉన్న సమయంలో ప్రతి రోజూ సుమారు 5 నుంచి 10 కిలోల వరకు కొనుగోలు చేశాం. తాజాగా రూ.60 కావడంతో కేవలం రెండు కిలోలు కొనుగోలు చేసి సరి పెడ్తున్నాం.

తోట విక్రమ్, ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకుడు

చనిపోయిన ఇందిరాగాంధీకి ఇంకా ఓటు హక్కు ఉంది

కేంద్ర మంత్రి బండి సంజయ్

గ్లోబల్ వార్త - నిర్మల్: భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఎప్పుడో మరణించినప్పటికీ, ఆమెకు ఇప్పటికీ ఓటు హక్కు ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే ఓట్ చోరీ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. రెండు, మూడు చోట్ల ఓట్లు ఉన్నవారి పేర్లను తొలగించడం తప్పెలా అవుతుందని నిలదీశారు.

నిర్మల్‌లో కొనసాగుతున్న బీజేపీ మహా పాదయాత్రలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ , ఓట్ చోరీ అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ అంటేనే ఓటర్ల జాబితాలో అనర్హుల ఓట్లను తొలగించి, అర్హుల ఓట్లను కొనసాగించడమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ హయాంలోనూ సర్ జరిగిందని తెలిపారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ పాలనలోనూ దీనిని నిర్వహించారని వెల్లడించారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీయే సర్ చేపట్టిన విషయాన్ని రాహుల్ మర్చిపోకూడదని ఎద్దేవా చేశారు.

ఈ సందర్భంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌కు



చెందినవారు భారత ప్రధానిని నిర్ణయించలేరని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ దేశానికి చెందని వ్యక్తులు, అక్రమంగా చొరబడిన వారి ఓట్లను తప్పకుండా తొలగిస్తామని చెప్పారు. కాంగ్రెస్ ఇలాగే మాట్లాడితే ఎన్ఆర్‌సీ (చీ=జ) కూడా అమలు చేస్తామని పేర్కొన్నారు. అవసరమైతే అక్రమంగా దేశంలోకి వలస వచ్చి ఇక్కడే నివసిస్తున్న విదేశీయులను వెనక్కి పంపిస్తామని తేల్చి చెప్పారు. మరోవైపు, సోషల్ మీడియాలో బీజేపీ, కేంద్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న వారిని వదిలి పెట్టబోమని కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు.

అర్హుల ఓట్లు తొలగిస్తే సహించం

ప్రతి ఓటుకూ లెక్క చెప్పాల్సిందే: మంత్రి ఉత్తమ్ కుమార్



గ్లోబల్ వార్త - హైదరాబాద్ :

ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు హక్కుతో చెలగాటమాడే అధికారం ఎవరికీ లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓటర్ల జాబితా సవరణ చేపడుతూ అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని, ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ప్రతి పేరుకు సంబంధించి స్పష్టమైన కారణాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఓటర్ల పేర్లను తొలగించడం సరికాదని, బాధితులకు తమ అభ్యంతరాలను తెలియజేసేందుకు, వివరణ ఇచ్చేందుకు తగిన అవకాశం కల్పించాలని అన్నారు. పొరపాటున తొలగించిన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఎన్నికల సంఘం పూర్తి స్పష్టత ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని, ప్రతి చర్యకు సరైన ఆధారాలు ఉండాలని పేర్కొన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడినట్లు తేలితే వాటిని సరిదిద్దే వరకు ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల రక్షణ కోసం ప్రతిపక్ష పార్టీల మధ్య ఐక్యత అవసరమని అభిప్రాయపడ్డారు.

దర్గా ఏ పార్టీ వారికి అతీతం కాదు

కడప అమీన్ పీర్ దర్గా కులమతాలకు అతీతంగా అన్ని పార్టీలకు టిడిపి, వైసిపి, కాంగ్రెస్, బిజెపి మరియు ఇతర పార్టీలకు అతీతంగా అమీన్ పీర్ దర్గా అని అందరికీ తెలిసిన విషయమే

ఈ దర్గాలో టిడిపి, వైసిపి ,కాంగ్రెస్, బిజెపి మరియు ఇతర పార్టీల కార్యకర్తలు ఈ దర్గా శిష్యులుగా ఉన్నారు వారు దర్గా అనుసారం వారి వారి సేవలు అందిస్తున్నారు కానీ దర్గా ఏ పార్టీ వారికి అతీతం కాదు. అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలకు అన్ని పార్టీల వారికి మరియు అన్ని మతాల వారికి ఆహ్వానం ఇవ్వడం జరిగినది. నిన్న అనగా 1- 11 -2026 జరిగినటువంటి లోకల్ బాడీ ఎలక్షన్ సమయంలో దర్గాకు ఉన్న రెండు మెయిన్ గేట్లు సుమారు 8.ఏఎ కు మూసి వేయడం జరిగినది మరియు దర్గా ప్రార్థనల కోసం చిన్న గేటు తెరవడం జరిగినది.

దీనికి ఆసరా తీసుకొని కొంతమంది వాట్స్‌అప్, ట్విషవఎశీశీన ద్వారా కొన్ని గ్రూపులలో దర్గా శిష్యుడు అయినటువంటి బషీర్ గారిని ప్రత్యక్షంగా చూపించి ఎలక్షన్ల కోసం గుండాలకు దర్గాలో ఆశ్రయం కల్పించి దర్గాను రాజకీయంగా వాడుకోవడం అనే అసత్య కల్పిత ప్రచారాలను సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి దర్గా యొక్క ప్రతిష్టను భంగపరిచే ప్రయత్నం చేసినారు. ఇందులో దర్గా పీఠాధిపతి వారి ప్రమేయంఉన్నదా లేదా అని అనుమానాస్పద ప్రచారం చేస్తున్నారు ఇందులో దర్గా పీఠాధిపతికి గానీ మరియు మేనేజ్మెంట్కు గాని ఎటువంటి సంబంధం లేదు. ఇటువంటి అసత్య ప్రచారం చేసిన వారికి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. మరియు వారిపై పరువు నష్టం దావా వేయగలం.



మద్యం కేసులో అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు.. రేపు విచారణ

వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) నోటీసులు జారీ చేసింది. బుధవారం విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. మద్యం అక్రమ రవాణా కేసుకు సంబంధించి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి గతంలో నోటీసులు ఇవ్వగా తన ఆరోగ్యం బాగోలేదంటూ అంబటి రాంబాబు లేఖ పంపిన విషయం తెలిసిందే. ఆ తరువాత తనకు గుండెకు స్టంట్‌లు వేయడంతో ఆ ఆసుపత్రి ఇచ్చిన నివేదికను ఈడీ అధికారులకు పంపించారు. తగత నెల 29వ తేదీన ఈనెల 4వ తేదీన విచారణకు రావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మెయిల్‌లో కోరారు. అయితే తాను మెయిల్ చేసుకోలేదని మాజీ మంత్రి చెప్పడంతో.. తిరిగి నిన్న నోటీసులు పంపించారు. రేపు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొనగా.. అంబటి రాంబాబు కూడా విచారణ వెళ్లనున్నట్లు తెలుస్తోంది.




న్యూజిలాండ్‌కు బిగ్ షాక్

కంకషన్‌కు గురైన స్టార్ ప్లేయర్

ఇటీవలే న్యూజిలాండ్ జట్టు భారత్ చేతిలో టీ20 సిరీస్‌ను కోల్పోయిన సంగతి తెలిసిందే. రేపటి నుంచి ప్రారంభం కానున్న వన్డే సిరీస్‌లో సత్తా చాటి.. ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో కివీస్ జట్టు ఉంది. ఈ నేపథ్యంలో ఆ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కివీస్ జట్టు స్టార్ ఓపెనర్ డెవాన్ కాన్వే తొలి వన్డేకు దూర మయ్యాడు. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్‌లో మంగళవారం న్యూజిలాండ్ ఆటగాళ్లు ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నారు. ప్రాక్టీస్ సమయంలో ఒక క్యాచ్ అందుకునే క్రమంలో కాన్వే, ఫాస్ట్ బౌలర్ మాట్ హెన్రీ పరస్పరం బలంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో కాన్వే తలకి తీవ్రమైన దెబ్బ తగలడంతో వైద్య బృందం వెంటనే అతనికి పరీక్షలు నిర్వహించింది. అనంతరం ఆసుపత్రికి తరలించి స్కాన్ చేయగా అతడు కంకషన్‌కు (తలకు గాయం) గురైనట్లు వైద్యులు తెలిపారు. దీంతో రేపు జరగనున్న వన్డే మ్యాచ్‌కు కాన్వే దూరమయ్యాడు. అతడి స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ టిమ్ సీఫెర్ట్ జట్టులోకి వచ్చే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

ఇటీవల న్యూజిలాండ్ జట్టును గాయాలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే రచిన్ రవీంద్ర, మార్క్ చాప్‌మన్, విలియం రూర్కీ, బెన్ సియర్స్ వంటి కీలక ఆటగాళ్లు వివిధ గాయా లతో వన్డే సిరీస్‌కు దూరమవ్వగా, తాజాగా కాన్వే కూడా కంకషన్‌కు గురయ్యాడు. ఈ ఏడాది జనవరిలో భారత్‌లో జరిగిన వన్డే సిరీస్ లో కాన్వే పాల్గొన్నాడు. ఆ తర్వాత మళ్లీ మరో వన్డే మ్యాచ్ కాన్వే ఆడలేదు. ఇప్పటివరకు 43 వన్డేలు ఆడిన కాన్వే 1692 పరుగులు సాధిం చాడు. ఇందులో 5 సెంచరీలు, ఆరు అర్ధ శతకాలున్నాయి.



వన్డే ప్రపంచ కప్: భారత్-పాక్ మ్యాచ్ టికెట్ల కోసం ఏకంగా 84 లక్షల దరఖాస్తులు!

క్రికెట్‌లో భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే వన్డే ప్రపంచ కప్ 2027లో ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు అభిమానులు పోటీ పడుతున్నారు. 34 వేల సీట్లకు ఏకంగా 84 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అక్టోబర్ 10న సౌతాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ఈ హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. కాగా ఈ మెగా టోర్నీకి సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న సంగతి తెలిసిందే.

భారత్–పాకిస్థాన్ మ్యాచ్ టికెట్ల కోసం ఇప్పటివరకు 83,97,294 అభ్యర్థనలు వచ్చినట్లు ఐసీసీ వెల్లడించింది. అంటే స్టేడియం సామర్థ్యానికి మించి వందల రెట్లు ఎక్కువ మంది అభిమానులు టికెట్ల కోసం ఆసక్తి చూపిస్తున్నారు. 2027 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు కూడా అభిమానుల నుంచి భారీ స్పందన వస్తోంది. నవంబర్ 21న అదే వాండరర్స్ స్టేడియంలో జరగనున్న ఫైనల్ మ్యాచ్ టికెట్ల కోసం ఇప్పటివరకు 79,00,944 అభ్యర్థనలు వచ్చినట్లు ఐసీసీ వెల్లడించింది. భారత్–పాక్ మ్యాచ్ తర్వాత అత్యధిక డిమాండ్ ఉన్న మ్యాచ్‌గా ఫైనల్ నిలిచింది.

193 దేశాల నుంచి 12 కోట్లకు పైగా దరఖాస్తులు!

మొత్తం టోర్నీ టికెట్ల కోసం ప్రపంచవ్యాప్తంగా అభిమానులు భారీగా స్పందిస్తున్నారు. 193 దేశాల నుంచి 2.8 మిలియన్ల మంది అభిమానులు టికెట్ల కోసం నమోదు చేసుకున్నారు. మొత్తం 12 కోట్లకు పైగా టికెట్ అభ్యర్థనలు వచ్చినట్లు ఐసీసీ వెల్లడించింది. ఆతిథ్య దేశమైన దక్షిణాఫ్రికాలో జరిగే మ్యాచ్‌లకు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఎనిమిది వేదికల్లో జరగనున్న 41 మ్యాచ్‌లకు సంబంధించి 10.5 కోట్లకు పైగా టికెట్ అభ్యర్థనలు వచ్చాయి. ఇందులో దక్షిణాఫ్రికా ఆడే మ్యాచ్‌లకే దాదాపు 2.6 కోట్ల అభ్యర్థనలు రావడం విశేషం. 2026 నవంబర్ 21 వరకు ఐసీసీ అధికారిక టికెటింగ్ వెబ్‌సైట్‌లో అభిమానులు టికెట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. డిమాండ్‌కు మించి దరఖాస్తులు వచ్చిన మ్యాచ్‌లకు లాటరీ విధానంలో టికెట్లను ఎంపిక చేసిన అభిమానులకు కేటాయించనున్నారు.



పీవీ సింధు సహా భారత బ్యాడ్మింటన్ స్టార్లకు తప్పని కష్టాలు.. అసలు ఏమైందంటే?

అంతర్జాతీయ వేదికపై దేశం కోసం పతకాలు సాధిస్తున్న భారత బ్యాడ్మింటన్ స్టార్లకు ఊహించని పరిస్థితి ఎదురైంది. యూరప్ పర్యటనలో ఆటగాళ్ల ప్రయాణం, ఆహారం, వసతి ఖర్చుల కోసం స్పాన్సర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిధులు విడుదల చేయకపోవడంతో పలువురు షట్లర్లు సొంత డబ్బులతో టోర్నీల్లో పాల్గొనాల్సి వచ్చింది. పీవీ సింధు, లక్ష్యసేన్ సహా పలువురు ప్లేయర్లు నాలుగు టోర్నీల యూరప్ పర్యటనలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ అద్భుత ప్రదర్శనలతో టైటిళ్లు సాధించి సత్తాచాటారు.

ఫిన్లాండ్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీల్లో జరిగిన నాలుగు టోర్నీలకు భారత బ్యాడ్మింటన్ బృందం హాజరైంది. అయితే ఈ పర్యటనకు సంబంధించి ఎస్ఎఐ నిధులు విడుదల చేయలేదు. అక్టోబర్ 6న ఫిన్లాండ్‌లోని వాంటాలో ప్రారంభమైన ఆర్కిటిక్ ఓపెన్‌కు కొద్ది రోజుల ముందే ఈ విషయాన్ని ప్లేయర్లకు తెలియజేసినట్లు సమాచారం. దీంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునేందుకు కూడా తగిన సమయం లేకుండా పోయింది. ఒలింపిక్ పతక విజేత, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కూడా ఈ పరిణామంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఫ్రెంచ్ ఓపెన్‌లో ఫైనల్‌కు చేరిన ఆమె.. కొన్ని ఖర్చులను సొంతంగా భరించాల్సి వచ్చిందని తెలిపింది. నిధుల రాలేదని టోర్నీలో పాల్గొనకుండా ఉండలేం కదా అని వెల్లడించింది.

నిధులు ఎందుకు నిలిపేశారంటే..

ఆసియా క్రీడల్లో భారత బ్యాడ్మింటన్ జట్టు ఆశించిన స్థాయిలో రాణించకపోవడమే నిధుల నిలిపివేతకు కారణమనే ప్రచారం జరిగింది. ఐచి–నగోయాలో జరిగిన ఆసియా క్రీడల్లో భారత్ వ్యక్తిగత బ్యాడ్మింటన్ విభాగంలో ఒక్క పతకం కూడా సాధించలేదు. 2014 తర్వాత వ్యక్తిగత విభాగంలో పతకం లేకుండా భారత్ తిరిగిరావడం ఇదే తొలిసారి. అయితే ఆసియా క్రీడల ఫలితాలకు నిధుల నిలిపివేతకు ఎలాంటి సంబంధం లేదని ఎస్ఎఐ ఉన్నతాధికారి స్పష్టం చేసినట్లు సమాచారం. బిఐ నిర్ణీత గడువులోగా అవసరమైన ప్రతిపాదనలు సమర్పించకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. రాబోయే టోర్నీలకు సంబంధించి నిధుల విడుదలను తిరిగి ప్రారంభించినట్లు ఎస్ఎఐ తెలిపినట్లు సమాచారం. అయితే యూరప్ పర్యటనలో ప్లేయర్లు ఇప్పటికే సొంతంగా చేసిన ఖర్చులను తిరిగి చెల్లించే అవకాశం లేదని వార్తలు వస్తున్నాయి.

PRINTED, PUBLISHED AND OWNED DONDLAVAGU BHAVYA, PRINTED AT LAKSHMI OFFSET PRINTERS, CHUTTUGUNTA, VIJAYAWADA AND PUBLISHED FROM VIJAYAWADA
D.NO. 28-2-22, II FLOOR, SHAIK MOHIDDEEN STREET, ARUNDELPET, VIJAYAWADA-520002. EDITOR DONDLAVAGU BHAVYA. PH . 08562-461571 APTEL/2025/16480